నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

పండగపూట అంగన్వాడీల పస్తులు

- ధర్నా చేస్తే తప్ప వేతనాలు ఇవ్వరా
- రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ ధర్నా
- రేపటి లోగా ఒక నెల వేతనం ఇస్తామన్నా అధికారులు
- రెండు నెలల జీతాలు ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

శివరాత్రి పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తక్షణమే వేతనాలు ఇప్పించాలని అంగనవాడీలు డిమాండ్ చేశారు. పండగ పూట అంగన్వాడీల రెండు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిడిపిఓ కార్యాలయం ముందు గురువారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాజెక్టు పట్ల అధికారులకు ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వివరించడం, జహీరాబాద్‌లో మాత్రం రాకపోవడమేంటని ప్రశ్నించారు. జహీరాబాద్ ప్రాజెక్టులో అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు వేతనం రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఐఎఫ్ఎస్సి కోడ్ పేరుతో నెలల తరబడి నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. రెండు నెలలుగా వేతనం రాకపోవడంతో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెద్ద పండుగ అయిన శివరాత్రికి కూడా వేతనం ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. మహిళా కార్మికుల్ని పస్తులు ఉంచడం సరైన పద్ధతి కాదని, తక్షణమే అధికారులు వేతనం ఇప్పించాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతంగా చేపడుతామన్నారు. ధర్నా చేస్తే తప్ప జహీరాబాద్ ప్రాజెక్టులో వేతనం వచ్చే పరిస్థితి లేదని ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంటుందన్నారు. రేపటిలోగా డిసెంబర్ నెల జీతాలు ఇస్తామని జనవరి నెల త్వరలో వస్తాయని చెప్పడంతో వాగ్వాదానికి దిగారు. రెండు నెలల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ కార్యాలయ అధికారులతో సిడిపిఓ అంజమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు గౌరమ్మ, నాగమణి, బాలమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్







- టీచర్ నియోజకవర్గంలో అత్యధికంగా పోలింగ్
- సంగారెడ్డి జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 92. 57,
- పట్టభద్రుల స్థానానికి 73. 19 శాతం
- సిద్దిపేట జిల్లాలో టీచర్స్ 94.83, పట్టభద్రులు 72.83 శాతం
- మెదక్ జిల్లాలో టీచర్ 95.03, పట్టభద్రులు 75.26 శాతం పోలింగ్
- ఓటు వేసిన పలువురు ఎంఎల్ఏ, ఎమెల్సీలు
- డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఓటు బహిష్కరణ

నవతెలంగాణ -మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ నియోజకవర్గానికి నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రుల కోసం 102, ఉపాధ్యాయుల కోసం 72 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటి పరిధిలో ఉన్న ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం పూట మందకొడిగా కొనసాగినప్పటికీ సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 95 శాతానికి పైగా ఓటు హక్కును వినియోగించుకోగా పట్టభద్రులు మాత్రం 75 శాతానికే పరిమితమయ్యారు. పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు కల్గిన పలువురు ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు ఓటు వేశారు. ప్యారానగర్లో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పలువురు ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనలేదు. ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ పోలింగ్‌కు దూరంగా ఉన్నారు.

సంగారెడ్డి జిల్లాలో...

మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని తార డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, అందోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. జిల్లాలో పట్టభద్రులు , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 68 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా 18774 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జిల్లాలో 2690 మంది ఓటర్లు ఉండగా 2490 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ ఉదయం 10 గంటలవరకు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 12.94 శాతం , పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 8.05 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 39.93 శాతం, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 24.60 శాతం, మధ్యాహ్నం 2 గంటలకు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 68.25 శాతం, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 45.88 శాతం, సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 85.69 శాతం, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 66.47 శాతం, పోలింగ్ ముగిసే సమయానికి టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 92.57 శాతం, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 73.19 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ముందే పోలింగ్ బూత్‌లో ఉన్న ఆఖరి ఓటరు వరకు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ మాధురి పటాన్‌చెరు మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలోని జహీరాబాద్ ఆర్డిఓ రాంరెడ్డి, నారాయణఖేడ్ ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, అందోల్ ఆర్డీవో పాండు, సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డిలు ఆయా డివిజన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు .





సిద్దిపేట జిల్లాలో..

ఎమ్మెల్సీ ఎన్నికలు సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుడు ఉపాధ్యాయ నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో 32589 మంది ఓటర్లు ఉండగా 23736 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో 7593 మంది మహిళలు, 16143 మంది పురుషులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 72.83 శాతం పోలింగ్ నమోదయింది. అదేవిధంగా ఉపాధ్యాయ నియోజకవర్గంలో 3212 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. వీరిలో 3046 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్లు వేసిన వారిలో 1121 మంది మహిళలు, 1925 మంది పురుషులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 94.83 శాతం పోలింగ్ నమోదు అయింది.

మెదక్ జిల్లాలో...

మెదక్ జిల్లాలో కూడా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 43 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటు వేశారు. 3.30 గంటల వరకు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. పట్టభద్రులు నియోజకవర్గంలో 75.26 శాతం పోలింగ్ నమోదు కాగా ఉపాధ్యాయ నియోజకవర్గంలో 95.03 పోలింగ్ శాతం నమోదయింది.

డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ ఓటింగ్‌కు దూరం

ప్యారానగర్, నల్లవల్లిలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని పోరాడుతున్న జేఏసీ ఎమ్మెల్సీ ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చింది. జేఏసీ పిలుపు మేరకు గుమ్మడిదల మండలంలోని 11 గ్రామాల పరిధిలోని పట్టభదుద్రులైన ఓటర్లు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. 11 గ్రామాల్లో 296 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా వీరిలో 42 మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. మిగతా పట్టభద్రుడైన ఓటర్లు ఎవరు ఓటు వేయలేదు. తమ గ్రామాలను పాడుచేసే డంపింగ్ యార్డును రద్దు చేసే పోరాటంలో భాగంగా తాము ఎమ్మెల్సీ ఓటింగ్‌లో పాల్గొనలేదని పలువురు తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికను బహిష్కరించడం ద్వారా తమ నిరసనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం డంపింగ్ యార్డు రద్దు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో కూడా 11 గ్రామాలకు చెందిన ప్రజలు ఓటింగ్‌కు దూరంగా ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు.





ఓటు వేసిన పలువురు వీఐపీలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన పలువురు వీఐపీలు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, మైనంపల్లి రోహిత్ రావు ఇద్దరు కూడా పట్టభద్రుల నియోజకవర్గంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీలు షేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి కూడా ఓటు వేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జెడ్పీహెచ్ఎస్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు క్యూలైన్లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సౌకర్యాలు లేవన్నందుకు ఎస్ఎఫ్ఐ నేత అరెస్ట్

గ్రాడ్యుయేట్ 70.81% టీచర్స్ 95.47% పోలింగ్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎన్నికల పోలింగ్ ముగిసేసరికి గ్రాడ్యుయేట్ 70.81%, టీచర్స్ 95.47% నమోదు అయిందని ఎన్నికల అధికారి అశోక్ చక్రవర్తి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎక్కడ ఏ లోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించామన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో గ్రాడ్యుయేట్ ఓటు వేసేందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత సౌకర్యాలు లేవని అక్కడ అధికారులను ప్రశ్నించడంతో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఎన్నికలు ముగిసిన తర్వాత విడుదల చేశారు.

పటిష్ట బందోబస్తు.. ప్రశాంతంగా పెద్దపట్నం

-సిబ్బందిని అభినందించిన ఏసీపీ సతీష్



నవతెలంగాణ-కొమురవెల్లి

శివరాత్రి సందర్భంగా కొమురవెల్లిలో పెద్దపట్నం కార్యక్రమానికి భారీ బందోబస్తును ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా పెద్ద పట్నం కార్యక్రమం ముగిసిందని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. తోట బావి సమీపంలో పెద్ద పట్నం కార్యక్రమం బుధవారం మధ్య రాత్రి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. దాదాపు 30 వేల మంది భక్తులు వచ్చారని తెలిపారు. రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. ఈ బందోబస్తు కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, చేర్యాల సీఐ శ్రీను, కొమరవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నిరేష్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు



నవతెలంగాణ-దుబ్బాక

నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీఐ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. సిద్దిపేట సీపీ అనురాధ ఆదేశానుసారం సీఐ శ్రీనివాస్ నేతృత్వంలోని పోలీసు, డాగ్ స్క్వాడ్ బృందం గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు పాన్ షాప్‌లు, కిరాణా షాపులపై ఆకస్మిక దాడులు చేశారు. ఈ తనిఖీల్లో దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు, ట్రైనీ ఎస్సై నవీన్, డాగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీవీఎస్ లూనాను భారీ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గురువారం రాత్రి టిప్పర్ లారీ టీవిఎస్ మోటర్ సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని ఢీ కొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ హవానా ప్రారంభం

- సాంకేతిక ప్రతిభను ప్రదర్శిస్తున్న ఔత్సాహికులు, ఉత్తేజకరమైన సవాళ్లతో పోటీ







నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ హవానా-2025 గురువారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యం అనుభూతులతో స్ఫూర్తిని రగిల్చే ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహిస్తోంది. అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, అవకాశాల సరిహద్దులను పునర్నిర్వచించడానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తోడ్పడుతోంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్ సీఐ) డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువ ఇంజనీర్లకు ఆవిష్కరణ, నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ రావు తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. 'భవిష్యత్తు అనేది ఆవిష్కరణలను స్వీకరించే, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతికతను అన్వయించే వారిదే. హవానా వంటి కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను పదును పెట్టడమే కాకుండా విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి. విద్యార్థులు హ్యాకథాన్లు, పేపర్ ప్రెజెంటేషన్లు, వర్క్ షాపుల వంటి పోటీల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తాయి' అని ఆయన పేర్కొన్నారు. షోలాపూర్‌లోని ఎస్ కే ఆర్కిడ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బీ.దఫేదార్ ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో పరిశ్రమ సమస్యలతో నిమగ్నమవ్వాలని ప్రోత్సహించారు. విజయానికి నాలుగు మంత్రాలంటూ-ఆన్ లైన్ వనరులను ఒడుపుగా వినియోగించుకోవడం, నైపుణ్య అభివృద్ధిని మెరుగు పరచుకోవడం, పరిశ్రమ పరస్పర చర్యను పెంపొందించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడమని చెప్పారు. విద్యార్థులు, సాంకేతిక ఔత్సాహికులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఉత్తేజకరమైన సవాళ్లతో పోటీ పడటానికి, విభిన్న సాంకేతిక డొమైన్లలో అంతర్దృష్టితో కూడిన జ్ఞాన-భాగస్వామ్య సెషన్లలో పాల్గొనడానికి హవానా ఒక అసాధారణ వేదికగా పనిచేస్తోంది. తదుపరి తరం ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి, శక్తివంతం చేయడానికి రూపొందించబడిన పోటీలు, ఆచరణాత్మక వర్క్ షాపులు, ప్రదర్శనలు, నెట్ వర్కింగ్ అవకాశాలకు ఈ ఉత్సవం ఓ వేదికగా తోడ్పడుతోంది. హవానాలో భాగంగా, డ్రోన్ రేసింగ్, రోబో రేస్, లైన్ ఫాలోవర్స్, కోడెథాన్, ప్రోటో ఎక్స్ పో, గ్రిప్పర్ బాట్ ఛాలెంజ్, రోబో రెజ్లింగ్, 24 గంటల హ్యాకథాన్, రెప్లికా ఛాలెంజ్, పేపర్-పోస్టర్ ప్రెజెంటేషన్, రోబో సాకర్ వంటి పలు ఆకట్టుకునే పోటీలు జరిగాయి. వీటిని మించి, నైపుణ్య అభివృద్ధిలో హవానా కీలక పాత్ర పోషించింది. కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, రోబోటిక్స్ వంటి పరివర్తన సాంకేతికతలపై లోతైన అవగాహనను కల్పించింది. ప్రముఖ పరిశ్రమల నిపుణులు, పలు కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి చర్చించే వీలు, కొత్త పరిచయాలు ఏర్పరడానికి దోహదపడింది. అంతేగాక, కెరీర్ అవకాశాలను కూడా అందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అధ్యక్షత వహించగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతోపన్యాసం చేశారు. దేశ నలుమూలల నుంచి 40 కళాశాలలకు చెందిన 150 బృందాలు ఈ పోటీలలో పాల్గొంటున్నట్టు చెప్పారు. జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం.సాయికృష్ణ స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించగా, ఉపాధ్యక్షుడు జి. శౌరీ జేమ్స్ వందన సమర్పణ చేశారు. అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు.

ఏడుపాయల్లో అత్యంత వైభవంగా శకట బ్రహ్మోత్సవం









నవతెలంగాణ-పాపన్నపేట

శ్రీ ఏడుపాయ వన దుర్గాదేవి జాతర ఉత్సవాలు రెండవ రోజైన గురువారం శకట భ్రమణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శకటభ్రమణోత్సవం. ఎడ్ల బండ్ల ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. లక్షలాది భక్తులు తిలకించడంతో ఏడుపాయల ప్రాంగణమంతా భక్తజనం పోటెత్తారు. ఎడ్ల బండ్ల ఊరేగింపు, శివసత్తులశిగాలు, పోతరాజులనృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏడుపాయలకు భారీగా తరలివచ్చినభక్త జనం మంజీరలోని చెక్ డ్యామ్, స్నానఘట్టాల వద్ద జల్లులు పుణ్య స్నానాలను భక్తులు ఆచరించి భక్తిశ్రద్ధలతో వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. జాతరలో అతి ప్రధానమైన బండ్ల ఊరేగింపు రంగురంగుల చీరలు, వేప కొమ్మలతో అలంకరించిన ఎడ్ల బండ్లు, రంగురంగుల మెరుపు కాగితాలు, దేవతామూర్తుల పటాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన గుమ్మటాల బండ్ల ఊరేగింపులో లక్షలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గాదేవి అమ్మవారికి జైజై అంటూ భక్తులు కొండలు దద్దరిల్లేలా నినదించారు. జాతర రెండవ రోజు ఇక్కడబండ్ల తిరిగే కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. బండ్ల ఊరేగింపు ముందు శివసత్తుల పూనకంతో శిగాలుగుతుండగా శకట భ్రమణోత్సవంప్రారంభమైంది. ఆనవాయితీ ప్రకారం మొట్టమొదటిగా పాపన్నపేట సంస్థానాధీశుల తరఫున పాపన్నపేట దున్న వారి బండి తిరుగుతుంది. వందలాది ఎడ్ల బండ్లు వాటిని అనుసరించాయి. మొదట తిరిగే పాపన్నపేట సంస్థానాధీశుల బండికి దేవాదాయశాఖ, ఈఓ చంద్రశేఖర్, డిఎస్పి ప్రసన్న కుమార్, తదితర అధికారులు ఘన స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి ఏడుపాయల్లో బండ్లు తిప్పే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్ల వారి డప్పు మోతలకు అనుగుణంగా యువకులు, జోగిని భక్తులు నాట్యం చేస్తూ సర్వం మరచిన యువత దుర్గా దేవిని స్తుతిస్తూ, చిందులేస్తూ, నాట్యం, డ్యాన్స్ చేస్తున్న దృశ్యాలను లక్షలాది మంది భక్తులు చెట్లు, కొండలు, కోనలు, భవనాలు, వాహనాలు పైకి ఎక్కి పరవశించి పోయారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. శివసత్తులు బండ్ల ముందు శిగాలుగుతూ నృత్యాలు చేస్తూ, బోనాలు తీసే మహిళలు అమ్మవారికి వివిధ కళాత్మక కార్యక్రమాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి.

భక్తులతో నిండిపోయిన గుట్టలు

ఏడుపాయల భక్తులతో గుట్టలన్నీ నిండిపోయాయి. ఎటు చూసినా కిలోమీటర్ల మేర యాత్రికులు కనిపిస్తు న్నారు. ఏడుపాయల చుట్టూ రాగాల కొండ, కోసలు, చిట్లడవి, మంజీరా నది పాయలు, మంజీర సెలయేరు వన దుర్గాదేవి అమ్మవారు ఏర్పాటు చేసుకున్న ప్రకృతి రమణీయ దృశ్యాలు భక్తుల మనస్సులను దోచుకున్నాయి. ఆలయ ప్రాంతమంతా పూర్తి జనారణ్యంగా మారిపోయింది. మిద్దెలు, మేడలు, బంగళాలో ఉండే, పట్టణ, గ్రామీణ ప్రాంతం వాసులకు మోదుగు తంగేడు, వెదురు, చలవ చాపలు కుటీర సౌధాలుగా మారాయి. ఏ చెట్టు, గుట్ట ఏ "వాహనం వంక చూసినా చుట్టూ జన సమూహమే. ఏడుపాయల మహానగరాన్ని తలపించింది. బండ్ల ఊరేగింపు సమయంలో జాతర ప్రాంగణంలో ఇసుక వేస్తే రాలనంత జనం కిటకిటలాడింది.

దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తజనం

గురువారం తెల్లవారు జాము నుంచే భక్తులకు ఏడుపాయలకు వెల్లువలా తరలి వచ్చారు. మంజీర నదిలో స్నానాలు చేసి, బారులు తీరి దుర్గమ్మను దర్శించుకు న్నారు.అనంతరం చెట్ల క్రింద టెంట్లు వేసుకొని, విందులు చేసుకున్నారు.సాయంత్రం బండ్ల ఊరేగింపు తిలకించారు.రాత్రి జాతరలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు తిలకించారు. జాతరలో సెల్ఫోన్ సిగ్నల్స్ లేక పోవడంతో చాలా మంది తప్పిపోయి,తమ వారిని చేరడా నికి పోలీస్ కంట్రోల్ రూంకు తరలి వచ్చారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఎస్పీ ఉదయ్కుమార్ రెడ్డి,ఆర్డీఓ రమాదేవి,చీఫ్ ఫెస్టివెల్ ఆఫీసర్ క్రిష్ణ, ఇఓ చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేటలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, స్వాతి దంపతుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. గురువారం ఉమామహేశ్వరుల కళ్యాణ వేడుకలను వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో వేద పురోహితుల మంత్రోచ్చరణాలు భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా రమా, నిరుపతి రెడ్డి దంపతులు జరిపించగా, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కళ్యాణ వేడుకలకు విచ్చేసిన భక్తులకు పబ్బ మహేష్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ వేడుకలలో జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, వాకిటి హనుమంతరెడ్డి, బాసంపల్లి రామగౌడ్,కల్లూరి ముత్యాలు, మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కాముని నగేష్, పైనం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు అందించేందుకే రాజకీయ రంగ ప్రవేశం

- మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీస్సులతో మున్సిపల ఎన్నికల్లో పోటీ చేస్తా
- ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజలకు సేవలు అందించేందుకే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా అన్నారు. గురువారం ఆయన జన్మదినం సందర్భంగా ఆయన మనసులోని మాటను విలేకరుల ముందు వెల్లడించారు. తాను 25 సంవత్సరాల పాటు వ్యాపార రంగంలో పని చేసిన అనుభవం ఉందని అన్నారు, ఇప్పటివరకు పలు సామాజిక సేవా కార్యక్రమాలు సైతం చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీస్సులతో నర్సాపూర్ నుంచి పోటీలో ఉంటానని ఆయన తెలిపారు. నర్సాపూర్ ప్రజలు తనను ఆశీర్వదిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఇచ్చారు నర్సాపూర్ మున్సిపల్ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-వట్పల్లి

శివరాత్రి ఉత్సవాలలో భాగంగా 39 వ ఆరాధన వెంకట ఖాజా దర్గా ఉరుసే షరీఫ్ జాతర ఉత్సవాలు రెండవ రోజైన గురువారం ఘనంగా కొనసాగాయి. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వెంకట ఖాజా ఉరిసే షరీఫ్ ముఖ ద్వారం వద్ద గంధము నెత్తుకుని దర్గా వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు ట్రస్టు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఆయన వెంట మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ వినోద్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బుద్ధి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు, ప్రకాశం మధు తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మండలంలో మొత్తం టీచర్స్ ఎమ్మెల్సీకి 91.89, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 76.08 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సరళిని జోగిపేట ఆర్డీఓ పాండు, తహసిల్దార్ విష్ణు సాగర్‌లు పర్యవేక్షించారు. జోగిపేట కేంద్రంలో కాకుండా అందోల్ కేంద్రంలో సెంటర్లు ఏర్పాటు చేయడం పట్ల ఓటర్లు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చింది. క్యూ లైన్‌లో ఎక్కువమంది ఉండడంతో కొద్దిసేపు ఎండలోనే నిలబడ్డారు. ఓటర్ల అభ్యర్థన మేరకు అప్పటికప్పుడు టెంటును ఏర్పాటు చేశారు. సెంటర్ను మాజీ ఎంపీ బీబీ పాటిల్ పరిశీలించారు.

మంచి నీళ్ళు అందించండి మహా ప్రభో

- మాజీ కౌన్సిలర్ చంద్రయ్య



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

మంచి నీళ్ళు అందించండి మహా ప్రభో అంటూ మాజీ కౌన్సిలర్ చంద్రయ్య మొరపెట్టుకున్నారు. రోడ్లు వేయక ముందు మంచి నీళ్ళు వచ్చాయని, మిషన్ భగీరథ పైప్ లైన్ పేరుతో వచ్చే నీళ్ళు కూడా రావటం లేదని దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమీషనర్ స్పందించి వెంటనే మంచి నీళ అందజేయాలని ఆయన కోరారు.

నరేందర్ రెడ్డి విజయంపై ధీమా



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అధిష్టానం బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయం ఖాయమని జిన్నారం, బొల్లారం మున్సిపల్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తూ భారీ సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేసిందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కోరుతూ ధీమా వ్యక్తం చేశారు.

పార్వతీశ్వరాలయంలో శివపార్వతుల కళ్యాణం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని పార్వతీశ్వరాలయంలో గురువారం శివ పార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబి లింగే రాజేందర్ సునీత, పట్లోళ్ల శివ దీక్షిత దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు సులుగంటి సత్యవత్, అంబిలిగే రమేశప్ప గాంధీగూడ రవి, పట్లోళ్ల రవి,, అంబిలిగే జగదీశ్వర్, గున్నాల రమేష్, ఉమ్మెంతల అరవింద్ సడిగే శ్రీనివాస్, సడిగే చంద్రశేఖర్ , సడిగే వీర్సంగప్ప, కోళ్ల శంకర్ జమిని సంగమేష్ కన్నా బాలు,శ్రీశైలం,బస్వారాజ్ దేవర,,శెట్టి ధర్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల సరళిని పరిశీలించిన. ట్రైని కలెక్టర్



నవతెలంగాణ-న్యాల్ కల్

మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలను ట్రైని కలెక్టర్ మనోజ్ ఆర్డీఓ ఎన్నికల అధికారులతో కలిసి అకస్మికంగా సందర్శించారు . ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎంత శాతం పోలింగ్ జరిగిందో ఆరా తీశారు . ఉదయం ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం వరకు ప్రశాంతంగా ముగిసింది . ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారి వెంట ఆర్డీవో రామ్ రెడ్డి, తహసిల్దార్ భూపాల్, ఎన్నికల సెక్టార్ ఆఫీసర్ అభినాష్ వర్మ, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, పోలీసులు ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు .

ఓటు హక్కును వినియోగించుకున్న విశ్వనాథ్



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల పోలింగ్ బూత్ లో మాల మహానాడు ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాథ్ తమ కార్యకర్తలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మహిళలు స్వేచ్ఛయుతంగా ఓటింగ్‌లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించిన పోలీసు అధికారులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

జిన్నారంలో ప్రశాంతంగా పోలింగ్



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రులకు సంబంధించి 87.45 శాతం పోలింగ్ జరగ్గా, టీచర్ ఎమ్మెల్సీ కి సంబంధించిన పోలింగ్ 100% నమోదు అయినట్లు తహసిల్దార్ బిక్షపతి తెలిపారు. పట్టభద్రుల పోలింగ్ సంబంధించి 526 మంది ఓటర్లుగా నమోదు చేసుకోగా 460 మంది పట్టబద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 310 మంది పురుషులు 150 మంది మహిళలు పుట్ట బదులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. టీచర్ ఎమ్మెల్సీ కి సంబంధించి 13 మందికిగాను జిన్నారం మండలంలో 13 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద జిన్నారం ఎస్సై నాగలక్ష్మి బృందం బందోబస్తు చేపట్టారు. పోలింగ్ కేంద్రాన్ని తహసిల్దార్ బిక్షపతి, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ పర్యవేక్షించారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



నవతెలంగాణ-వట్పల్లి

మండల కేంద్రమైన వట్పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఓటింగు 12 గంటల వరకు అంతంతంగానే కొనసాగి ంది. మధ్యాహ్నం నుంచి పట్టపద్రుల సంఖ్య పెరగడంతో ఓటింగులో పాల్గొన్న వ్యక్తులు క్యూ లైన్ కట్టాల్సి వచ్చింది. పోలింగ్ బూత్ వద్ద త్రాగునీటి సరఫరాను ఏర్పాటు చేయకపోవడంతో పట్టభద్రులు కొంత అసహనం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఓటింగ్ శాతం 73 % , ఉపాధ్యాయులు 91% తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారులు,"జిని కుమారి ప్రభాకర్ రెడ్డిలు తెలిపారు.

ప్రశాంతంగా పోలింగ్



నవతెలంగాణ-న్యాల్ కల్

న్యాల్‌కల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉదయం నుంచి ప్రారంభమైన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిశాయి .గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో మండలంలో పట్టభద్రుల మొత్తం ఓటర్లు 398 ఉండగా 276 ఓటింగ్ 69.34 శాతం, ఉపాధ్యాయులు మొత్తం 25 ఉండగా 23 ఓటింగ్ 92 శాతం నమోదు అయినట్లు తహసిల్దార్ భూపాల్ ఎన్నికల సెక్టర్ ఆఫీసర్ అవినాష్ వర్మలు పేర్కొన్నారు. ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రూరల్ సీఐ జక్కుల హనుమంతు పర్యవేక్షణలో ఎస్సై చల్ల రాజశేఖర్ ఎప్పటికప్పుడు గట్టి భద్రత చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మైమూద్ అలీ , సిరాజోద్దీన్, శాంత్ కుమార్ పాటిల్ , సిద్దయ్య స్వామి , రఫియోద్దీన్ , దిగంబర్, రాజేంద్ర, తదితరులున్నారు

ప్రశాంతంగా.. ఎమ్మెల్సీ ఎన్నికలు

- గ్రాడ్యుయేట్స్ పోలింగ్ బూత్‌లో మందకోడిగా సాగిన పోలింగ్





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఎమ్మెల్సీ టీచర్స్ గ్రాడ్యుయేట్స్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ 11 గంటల వరకు టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ నందు 13.75% ఓట్లు నమోదు అయ్యాయి. గ్రాడ్యుయేట్స్ పోలింగ్ 8.5 % ఓట్లు నమోదు అయ్యాయి. మధ్యాహ్నం 12 గంటల వరకు టీచర్స్ పోలింగ్ 44.4 శాతం ఓట్లు పోలవగా, గ్రాడ్యుయేట్స్ పోలింగ్ 94. 98% ఓట్లు నమోదు అయ్యాయి. 2 గంటల వరకు టీచర్స్ పోలింగ్ 77 శాతం, గ్రాడ్యుయేట్స్ పోలింగ్ 47.23% ఓట్లు నమోదు అయ్యాయి రెండు గంటల వరకు గ్రాడ్యుయేట్స్ బ్యాలెట్ పేపర్ నందు ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్నందున ఓట్లు వేసేందుకు ఓటర్లు సమయం ఎక్కువగా తీసుకోవడంతో గ్రాడ్యుయేట్స్ పోలింగ్ కేంద్రంలో మందకోడిగా ఓటింగ్ సాగింది. పోలింగ్ పూర్తి అయ్యే సరికి పట్టభద్రుల ఓటింగ్ 73.26 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ 94.70 శాతం నమోదైంది.

జహీరాబాద్ డివిజన్ పరిధిలో

గ్రాడ్యుయేట్స్ నందు మొత్తం 4544 ఓట్లు ఉండగా మధ్యాహ్నం రెండు గంటల వరకు 2,146 ఓట్లు పోలయ్యాయి. టీచర్స్ నందు 509 ఓట్లకుగాను మధ్యాహ్నం 2 గంటల వరకు 392 ఓట్లు పోలయ్యాయి.

కట్టుదిట్టమైన బందోబస్తు...

ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు పోలింగ్ బూత్‌ల వద్దకు ఎవరిని కూడా వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. ఓటర్లు మాత్రమే నిర్భయంగా వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జహీరాబాద్ డివిజన్ పరిధిలో 7 పోలింగ్ కేంద్రాలు పట్టభద్రులకు, 6 పోలింగ్ కేంద్రాలు ఉపాధ్యాయుల ఓటింగ్ కోసం ఏర్పాటు చేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటును సద్వినియోగం చేసుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేశారు.

ఎండ వేడిమిని తట్టుకోలేక తిరిగి వెళ్లిన గ్రాడ్యుయేట్స్ పోలింగ్ కేంద్రం వద్ద భారీ సంఖ్యలో గ్రాడ్యుయేట్‌లు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎండలో నిలబడాల్సి వచ్చింది. దీంతో పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే మళ్లీ వచ్చి ఓటు వేస్తామంటూ వెళ్లిపోవడం కనిపించింది.

పోలింగ్ సరళని పరిశీలించిన ప్రముఖులు

పోలింగ్ సరళిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్, పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు పోలింగ్ సరళిని పరిశీలించారు. ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డిలు ఎన్నికల సరళిని పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లోని ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం ఆవరణలో హెల్త్ సిబ్బంది, త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఆందోల్ ఆర్డీఓ పాండు, తహసిల్దార్ మన్నె కిరణ్ కుమార్, ఎంపీఓ శ్రీకాంత్, ఆర్ఐ రాజు, అధికారులు ఉన్నారు. అదేవిధంగా జిల్లా అడిషనల్ ఎస్పి సంజీవరావు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ కేంద్రంలో ఇతరులు, వివిధ పార్టీల నాయకులు ఉండకుండా చూడా లని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఓటు వేసే వారికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా సాయంత్రం 4 గంటల వరకు పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఐడి కార్డులు ఉన్న వారు మాత్రమే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని, ఇతరులు ఎవరైనా పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంగా ఉండే విధంగా చూసుకోవాల న్నారు.ఆయన వెంట జోగిపేట సిఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతికుమార్, పోలీస్

ఎత్తి పోతలు ఉత్తిపోతలే..వ్యవసాయానికి సరఫరా లేదు

- పట్టించుకోని పాలకులు ప్రభుత్వం మారినప్పుడు నిధులు మంజూరు.
- ప్రభుత్వ ధనం వృధా రైతులకు ఉపయోగం లేదు



నవతెలంగాణ-మనూర్

రైతులకు వ్యసాయానికి నీటి సరఫరా కోసం గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండలంలోని తొర్నల్ పులకుర్తి కారముంగిలలో మంజీరా నది పైనా ఎత్తి పోతల పథకం పనులు ప్రారంభం చేశారు. నిధులు లేక పనులు ఆగిపోయాయి. ఎమ్మెల్యేగా పి కిష్టా రెడ్డి హయాంలో నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభం చేశారు.. గ్రామంలో గల రైతులు కలసి కమిటీ ఏర్పాటు చేసుకొని వ్యవసాయం నకు నీటిని వాడుకోవాలి.. అది సాధ్యం కాక నిరుపయోగంగా ఉన్నాయి. పది సంవత్సరాలు తరువాత బి ఆర్ యస్ పార్టీ అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేసి వదిలేశారు. కానీ ఇప్పటి వరకు ఒక ఎకరానికి నీరు పారలేదు. ప్రస్తుతం ఎత్తి పోతల పథకం మూలాన పడ్డా పట్టించుకోవడం లేక కొత్తగా బసవేశ్వరా ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేసిన వృధాగా ఉన్నాయి. కొత్త వాటిని నిర్మించిన నీటి సరఫరా జరుగుతాయా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలు మారినప్పుడు పాత వాటిని మర్చిపోయి, కొత్త వాటిని అమలు చేయడం వల్ల ఖర్చు తప్ప ప్రజలకు ఉపయోగం లేదని ఆయా గ్రామాల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఎత్తి పోతల పథకం మరమ్మత్తులు చేసి వ్యవసాయానికి నీరు అందించాలని రైతులు కోరుచున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- గ్రాడ్యుయేట్స్ 68.94, టీచర్స్ 96.15 శాతం పోలింగ్



నవతెలంగాణ-ఝరాసంగం

ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో గ్రాడ్యుయేట్స్, 628 మంది, టీచర్స్ 26 ఓటర్లు ఉండగా. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది.పోలింగ్ ముగిసే సమయానికి టీచర్స్ (96.15) శాతం, గ్రాడ్యుయేట్స్ (68.94) శాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. టీచర్లు 25 మంది, గ్రాడ్యుయేట్స్ 433 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ ప్రక్రియను తహసిల్దార్ తిరుమలరావు పరిశీలించారు.పోలింగ్ స్టేషన్స్ వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు.

మహిళ దారుణ హత్య



నవతెలంగాణ-సదాశివపేట

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ వెనుకాల గురువారం తెల్లవారుజామున మహిళ దారుణ హత్యకు గురైనట్లు సీఐ మహేష్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నందికంది గ్రామానికి చెందిన సారా చిన్న లక్ష్మి(35) తన కూతురు శిరీష దగ్గరకి గత నాలుగైదు రోజుల క్రితం అనంతసాగర్ వెళ్లి 26వ తేదిన తన కూతురు శిరీషతో కలిసి అనంతసాగర్ నుంచి సదాశివపేటకు వచ్చి కూరగాయలు తీసుకుంది. కూతుర్ని అనంతసాగర్ ఆటో ఎక్కించి అనంతరం నందికంది గ్రామానికి వెళ్లి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఏదో పని ఉందని తన భర్తకు చెప్పి తిరిగి సదాశివపేటకు వచ్చి హత్యకు గురై నగ్నంగా పడి ఉంది. మృతురాలి తమ్ముడు చెట్టు కింది మల్లేశం మృతురాలిని గుర్తు పట్టి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మహేష్ గౌడ్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

- ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల, జోగిపేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బిఎల్వోల ద్వారా ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వికలాంగులకు పోలింగ్ కేంద్రాల్లో కి వెళ్లేందుకు వీలుగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్‌లు ఏర్పాటు చేయడంతో పాటు వీల్ చైర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 40 పోలింగ్ కేంద్రాలు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మొత్తం 600 మంది ఎన్నికల సిబ్బందితో పోలింగ్ ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 2690 మంది ఓటర్లు టీచర్స్ ఎమ్మెల్సీ కోసం 25652 మంది ఓటర్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం జిల్లాలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

బీఆర్ఎస్ కార్పొరేటర్ ఆరోపణలు హాస్యాస్పదం

- ప్రభుత్వ ఆసుపత్రి వైద్యల సేవలు భేష్
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి





నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్పొరేటర్ వ్యాఖ్యలతో రోగుల్లో అయోమయం నెలకొంటాయని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలు భేష్‌గా ఉన్నాయని, బిఆర్ఎస్ కార్పొరేటర్ ఆరోపణలు పూర్తిగా హాస్యాస్పదంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌కు హితవు పలికారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాంటీన్ ఆస్పత్రి గదులను పరిశీలించడంతోపాటు వైద్య సేవలపై ఆసుపత్రి సూపర్ డెంట్ శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్పొరేటర్ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు, వారి ఆరోపణలు అర్థరహితమన్నారు. దేశంలోనే 7 వ స్థానంలో వున్న పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిని, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 2.50 లక్షల మంది రోగులకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అలాగే 11వేల మంది రోగులకు ఆసుపత్రిలో చేర్చుకొని వైద్య సేవలు అందిస్తూ సుమారు 7వేల పైచిలుకు మైనర్ మెజర్ ఆపరేషన్లు చేశారని గుర్తు చేశారు. నార్మల్ సీజరింగ్ ద్వారా 1456 గర్భిణీలకు పిల్లలు జన్మించారన్నారు. ఆసుపత్రి వైద్యులు సిబ్బంది డబ్బులు వసూళ్లు చేస్తున్నారని అలాగే క్యాంటీన్ లో అన్నం బాగోలేదంటూ కార్పొరేటర్ ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు ఆసుపత్రి సేవలకు కోట్లాది రూపాయలను వె చ్చిస్తున్నారన్నారు. సామాన్య ప్రజలు పేదలు ఇతర రాష్ట్రా ల ప్రజలకు అనేక అనుమానాలు వచ్చే విధంగా పటాన్ చేరు కార్పొరేటర్ వ్యాఖ్యలు వున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ఒక ప్రజా ప్రతినిధిగా కార్పొరేటర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోపణలు అర్ధరహితమని, రోగులకు అన్ని విధాలుగా వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ మాజీ పీసీసీకార్య దర్శి మతీన్, జిల్లా కార్యదర్శి సమాయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అతిక్ పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

బీరంగూడ గుట్టపై ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



నవతెలంగాణ-అమీన్ పూర్

మహాశివరాత్రి పర్వదానాన్ని పురస్కరించుకుని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ దంపతులు, ఆలయ కార్యనిర్వాన అధికారి శశిధర్ గుప్తా స్వామివారికి పట్టు వస్త్రాలను తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. ఈ కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాదతోపాటు మరికొందమంది అర్చకుల మంత్రోచ్చారణలతో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణ ఉత్సవాలను తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరైనారు. స్వామివారి కల్యాణాన్ని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తులసి రెడ్డి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, అమీన్పూర్ పలువురు ముఖ్య నాయకులు, సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ జిల్లా అధ్యక్షులుగా ఓం ప్రకాష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా డి. ఓం ప్రకాష్ ను నియమించినట్లు రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధు తెలిపారు. నాగల్ గిద్ద మండలం ఉట్ పల్లి గ్రామనికి చేంది సామాజిక సేవకర్త, బ్లడ్ డోనర్స్ సభ్యులు, విద్యావేత్త తను సేవ చేసే కార్యక్రమాలను గ్రహించి ఓం ప్రకాశ్‌ను ఏకగ్రీగ్రంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందో అక్కడ బాధితుల పక్షాన ఉండి న్యాయం జరిగే విధంగా చూస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగిoచిన తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధుకి, సహకరించిన రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే.బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కోటారి నర్సింలులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
మెదక్
3
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-మనోహరాబాద్

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చెట్లగౌరారం గ్రామంలోని చెల్మనా య గుట్ట దేవాలయం, లింగారె డ్డిపేట గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయాల్లో గురువారం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చెట్లగౌరారంలో స్వయంభూగా వెలసిన చెల్మనాయ స్వామి దేవాలయంలో రాము పంతులు ఆద్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుని అక్కడే ఒక్కపొద్దులు విడిచి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే సాయంత్రం గ్రామస్థులు బోనాలను సమర్పించి భక్తి శ్రద్దలతో మొక్కులను తీర్చుకున్నారు. ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యంజాల ప్రభాకర్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి ఆద్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నదానంలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. చెట్లగౌరారం గ్రామం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పరిశ్రమల నుంచి పెద్ద ఎత్తున కార్మికులు దేవాలయానికి వచ్చి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చెట్లగౌరారం ఉపసర్పంచ్ శ్రీహరిగౌడ్, రంగాయిపల్లి ఉపసర్పంచ్ నవీన్, నాయకులు వెంకటేష్ ముదిరాజ్, నరేన్‌రెడ్డి, మెట్టు సుధాకర్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న శేరి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలోని ఉన్న ప్రతి ఒక గ్రాడ్యుయేట్స్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఆయన వెంట వాడి మాజీ సర్పంచ్ యామి రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-శివ్వంపేట:

మండలంలోని పిల్లుట్ల, రత్నాపూర్ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మన్సూర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆర్థికంగా కొంత ఊరటనిస్తాయన్నారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డికి బాధిత కుటుంబాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి ముత్యాలు, నారాయణరావు, చెంది అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, సువ్వుల దశరథ, మాజీ సర్పంచులు బొగ్గుల సాలమ్మ,శంకర్, బొగ్గుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, నాగ్యారి యాదగిరి,చిక్కుడు బాలేష్,గణేష్, పిల్లి మధు, చిక్కుడు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.....

ఘనంగా పైడి శ్రీధర్ గుప్తా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీధర్ గుప్తా జన్మదిన వేడుకల సందర్భంగా పలు పార్టీల నాయకులు శ్రీధర్ గుప్తాను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, మణిదీప్, రిజ్వాన్, దొంతి రవి ఆయా పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.


ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో ప్రముఖులు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని చెంది గ్రామంలో జరుగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, కరుణాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ప్రతి నిత్యం ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రేణుక మాత ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం తప్పకుండ అందజేస్తామని అన్నారు. జాతర ఉత్సవాలకు విచ్చేసిన నాయకులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వారాల గణేష్, కములయ్యగారి వెంకటేష్, బిస్కుంద అంజయ్య, బిజిలిపురం సత్తయ్య ఇసారపు రాజు గౌడ్, ప్రభులింగం గౌడ్,షేక్ అలీ, ఇసుగారి అరుణ్, బలవంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బైక్‌పై కుంభమేళాకు వెళ్లిన మండల వాసులు



నవతెలంగాణ-మనోహరాబాద్

ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతున్న కుంబమేళాకు మండలానికి చెందిన ముగ్గురు యువకులు బైక్‌పై తరలివెళ్లారు. 144 సంవత్సరాలకు ఒక సారి వచ్చే కుంభమేళాకు వెళ్లాలనే లక్ష్యం ఉంటే చాలు అనే లక్ష్యంతో మండలంలోని పర్కిబండ గ్రామానికి చెందిన డప్పు కుమార్ ఆద్వర్యంలో శబాష్‌పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌తో పాటు మరో వ్యక్తి ముగ్గురు యువకులు తమ బైక్‌లపై ఉత్తర్‌ప్రదేశ్‌కు బయలుదేరారు. కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం అయోధ్యా, కాశీలాంటి పవిత్ర ప్రదేశాలకు వెళ్లి తిరుగు ప్రయాణమైనట్టు గ్రామస్థులు తెలిపారు.

పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ ఉద్యమకారుడు



నవతెలంగాణ-మనోహరాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ కారుడు మాంగ్యా నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని కూచారం తాండాకు చెందిన పట్టభద్రుడు మాలోతు మాంగ్యా నాయక్ ఓయూలో గ్రాడ్యువేషన్‌లో పట్టా సాధించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాలోతు మాంగ్యా నాయక్ తన కుటుంబ సభ్యులు అన్న శివాలాల్ నాయక్, వదిన సునితలతో పాటు మాలోతు కిరణ్‌కుమార్, రమేష్, మోహన్‌లతో కలిసి మాంగ్యా నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ -పాపన్నపేట

చిన్న నీటి పారుదల ప్రాజెక్టులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఘనపూర్ ఆనకట్ట నీటిలో ఓ 30 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం కనుగొన్నట్లు, మృతదేహంపై పచ్చని టీ షర్ట్, నల్లని షర్ట్ నెక్కరు ధరించి ఉన్నట్లు స్థానికులు గమనించారు. పాపన్నపేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ళ సహాయంతో నీటి నుంచి వెలికి తీసి ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా మృతుడి ఆనవాళు గుర్తించినట్లయితే పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ (8712 657930)కు సమాచారమివ్వాలని కోరారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ -పాపన్నపేట

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బాపారావు,లింగారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.



ఓటు రాజ్యాంగం కల్పించిన ఒక హక్కు

- ఎమ్మెల్యే సునీతారెడ్డి.



నవతెలంగాణ-శివ్వంపేట

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం కోసం రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు అనేది ఒక వజ్రా యుధం లాంటిందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరుగగా శివ్వంపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరికీ భయపడకుం డా, ఎలాంటి ప్రలోబాలకు లోను కాకుండా తమకు నచ్చిన వారికి ఓటు వేసుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావిం చి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ కమలాద్రితో కలిసి పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,ఆత్మకమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, వాకిటి హనుమంతరెడ్డి, దొంతిరెడ్డి సంతోష్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, జిన్నారం మహిపాల్ రెడ్డి, గొల్ల చంద్రకళ శ్రీశైలం, కల్లూరి వెంకటేష్, పానగారి వెంకటేష్, బొగ్గుల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సిలువేరి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం ఖాయం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్,నిజామాబాద్, కరీంనగర్,అదిలాబాద్ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హవేలీ ఘనపూర్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంగా నిలిపిస్తానని, మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల శ్రీకాంత్, చిట్యాల శ్రీనివాస్, నాగిరెడ్డి,రాములు, ప్రభాకర్ గౌడ్, మొండి పద్మారావు,పోశెట్టి,ఆదిల్ పాషా, రిజ్వాన్, రాము, కిషన్ రెడ్డి, వినోద్, శశికాంత్, కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

















నవతెలంగాణ-మనోహరాబాద్

పట్టభద్రులు, ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎన్నికలు మనోహరాబాద్ మండలంలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండడంతో పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేసి ఇతరులను లోపలికి రాకుండా చర్యలు తీసుకున్నారు. మండలంలో పట్టభద్రులు 356, మహిళలు 33 ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 389 మంది ఉన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు మొత్తం పురుషులు 221 మంది, మహిళలు 105 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్పి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డిలు పరిశీలించారు. మండలంలో పట్టభద్ర ఓటర్లు ఉదయం నుంచి తమ ఓటు హక్కును ఉత్సాహంగా బారులు తీరి మరీ వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణలో జరుగుతున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం సాధిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువత ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను దూరం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం ఉద్యోగాల కల్పనతో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి వారిని ఆదుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికి ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లను ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. దాంతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూసే ప్రతి నిరుద్యోగి కాంగ్రెస్ వైపే ఉన్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణాగౌడ్, మన్నె కళ్యాణ్‌ముదిరాజ్, మండల యుత అధ్యక్షులు నవీన్, మాజీ ఎంపీటీసి నాయిని లక్ష్మి నర్సింలుగౌడ్, లద్దిపేర్ల శ్రీనివాస్‌గౌడ్, కాళ్ళాకల్ మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, ప్రభాకర్‌రెడ్డి, అఫ్సర్, శోభన్‌రాజ్‌గౌడ్, అజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

మండల కేంద్రం కొల్చారంలో గురువారం మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇందులో బాగంగా పట్టభద్రుల ఓటర్లు తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటర్లు 400లకు పైచిలుకు ఉండగా అందులో 80శాతం ఓట్లు పోలైయ్యాయి.

నవతెలంగాణ-పాపన్నపేట

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం పాపన్నపేటలో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభమయ్యింది. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్రావు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి, పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి పాపన్నపేటలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి పాపన్నపేటలో 826 ఓట్లుగాను 547 ఓట్లు పోలయ్యాయి.టీచర్ ఎమ్మెల్సీకి 86 మంది ఓటర్లు ఉన్నారు. కాగా టీచర్ ఓటర్లలో 81 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, అందులో 64 మంది పురుషులు, 17 మంది మహిళా టీచర్లు ఉన్నారు..

నవతెలంగాణ-నార్సింగి

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలు గురువారం మండలంలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల సంఖ్య 17 ఉండగా వంద శాతం పోలింగ్ జరిగింది. గ్రాడ్యుయేట్ ఓటర్లు మొత్తం మీద 396 ఉండగా అందుకుగాను 319 (80.55) శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు, మండల ప్రజలకు, ఓటింగులో పాల్గొన్నందుకు ఓటర్లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ-నిజాంపేట

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ స్థానాలకు సంబంధించిన ఎన్నికలు గురువారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసాయి. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు మండల తహసిల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 531 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా 375 ఓట్లు, టీచర్స్ 35 ఓట్లు ఉండగా 35 ఓట్లు పోలేనట్లు తెలిపారు. రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన వారికి ఈసారి ఓటు రాలేదని పలువురు విచారం వ్యక్తం చేశారు. మండలంలో ఎంతోమంది గ్రాడ్యుయేట్స్ ఉన్నప్పటికీ కొందరు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోలేకపోయారని మండల ప్రజలు పేర్కొన్నారు.

నవతెలంగాణ-హవేలీఘనపూర్

మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎన్నికల కేంద్రాన్ని మెదక్ ఆర్డీవో పరిశీలించారు.గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ఓటు హక్కు, ఎన్నికల పరిశీలనపై అక్కడి అధికారులకు సూచనలు చేశారు. మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 66 ఓట్లకుగాను 65 ఓట్లు వేశారు. గ్రాడ్యుయేట్స్ మండలంలో 652 మంది ఓటర్లు ఉండగా 489 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆమె వెంట తహసిల్దార్ సింధూరేణుక, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ను పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

నవతెలంగాణ-టేక్మాల్

ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ టేక్మాల్‌లో టేక్మాల్‌లో ప్రశాంతంగా జరిగాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి టేక్మాల్ మండలంలో 17 ఓట్లు ఉండగా 17 ఓట్లు పోలైనట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు. పట్టభద్రులకు సంబంధించి 477 ఓట్లకు గాను 368 ఓట్లు పోలైనట్లు చెప్పారు. పట్టభద్రులు అవగాహన లేకపోవడంతోని పూర్తిస్థాయిలో ఓట్లను వినియోగించుకోలేక పోయారని కొందరు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాకెందుకులే అని ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారని వాపోతున్నారు.


ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విఫలం



నవతెలంగాణ-వట్పల్లి

మండల కేంద్రంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వెంకట ఖాజా దర్గా ఊర్సె షరీఫ్ ఉత్సవాలలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విఫలమయ్యారు. ఇతర పోలీస్ స్టేషన్ల నుండి బందోబస్తుగా పోలీస్ సిబ్బందిని నియమించారు. సంగారెడ్డి నుండి ఎ ర్ కానిస్టేబుల్స్ కొంతమంది ఇతర స్టేషన్లో నుంచి కొంతమంది పోలీసు సిబ్బందిని నియమించినప్పటికీ రోడ్డుమీద ట్రాఫిక్ పెరిగిపోయింది. ఇతర ప్రాంతాల నుంచి బందోబస్తుగా వచ్చిన సిబ్బంది మాత్రం తమకేమీ పట్టనట్లుగా ట్రాఫిక్ నియంత్రణను అదుపు చేయలేకపోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక పోలీసులు మాత్రం రిస్కు తీసుకుని రాత్రి పగలు తేడా లేకుండా విధులను నిర్వహిస్తూ అప్రమత్తంగా వ్యవహరించడంతో అవాంఛనీయ సంఘటన జరగకుండా వ్యవహరించారని స్థానికులు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది మాత్రం స్వీట్ దుకాణాల వెంట ఆశ్రమంలోనే తిరుగుతున్నారు తప్ప ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తాయి. స్థానిక పోలీసులకు సహకారిగా బందోబస్తు చేసేందుకు వచ్చిన పోలీస్ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించి ట్రాఫిక్ నియంత్రణలో విఫలమవుతున్నారని ఆరోపణలున్నాయి. ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చూసి చూడనట్లుగా పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఉత్సవాలలో పాల్గొనేందుకు చేరుకుంటున్నప్పుడు పోలీసులు కనపర్చిన నిర్లక్ష్యం వల్లనే రహదారి మీద వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డుమీద ఆగిన లారీలు వెహికల్స్ ట్రాఫిక్ ఇబ్బందులే పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం. పోలీసుల విధి నిర్వహణపై జాతరకు విచ్చేసిన ఆయా గ్రామాల భక్తులు నిరుత్సాహాన్ని వ్యక్తపరిచారు.

నిధి ఆప్కే నికత్‌పై కార్మికులకు అవగాహన



నవతెలంగాణ- కంది

మండలంలోని ఇంద్రకరణ్ గ్రామ పారిశ్రామిక వాడలో ని అరబిందో రీసెర్చ్ సెంటర్ 2 లో గురువారం ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ ఓ) పింఛను విభాగం అవగాహన, పదవీ విరమణ పొందిన వారికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా (ఈపీఎఫ్ ఓ) ప్రాంతీయ కమిషనర్ విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం భవిష్య నిధి (ఈపీఎఫ్ ఓ) సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వివిధ పరిశ్రమలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వారికి అదే రోజు పెన్షన్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ నిధి ఆప్కే నిక్కర్ సంస్థను రెండేళ్లుగా సేవలందిస్తూ ఉద్యోగులకు మరిన్ని సదుపాయాలను ఆన్లైన్ ద్వారా సులభమైన పద్ధతిలో దరఖాస్తులు విత్ డ్రా లు ,ఈ కేవై సి, ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ద్వారా ఈపీఎఫ్ ఆఫీసులకు పనిచేస్తున్న పరిశ్రమకు వారి వారి సమస్యల వద్దకు తిరుగకుండానే సేవలందిస్తుందన్నారు. ఉద్యోగులు(ఈపీఎఫ్ ఓ) కార్యాలయాలకు వెళ్లకుండా లబ్ధిదారులు పింఛన్ దారులు వారి వద్దకే ఇలాంటి అవగాహన చేపట్టడం వల్ల ఉద్యోగులు పింఛన్ దారులు సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ ఓ అధికారి శ్రీదేవి, వివిధ సంస్థల హెచ్ఆర్ , మేనేజర్లు పదవి విరమణ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్ట భద్రుల ఎమ్మెల్సీకి 9 23 ఓట్లు ఉండగా అందులో 653 మంది పట్టభద్రులు హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 70.75% ఓటింగ్ శాతం నమోదు అయింది. అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీకి జరిగిన ఓటింగ్‌లో మొత్తం 145 ఓట్లు ఉండగా, 142 మంది టీచర్లు హాజరై ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో టీచర్ ఎమ్మెల్సీకి 97.93 ఓటింగ్ శాతం నమోదయింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ- కోహిర్

మండలంలోని కోహిర్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు టీచర్స్ 93.19 శాతం, 77.8. శాతం నమోదు అయింది.. ఎక్కడ ఎలాంటి అ వంచన సంఘటనలు జరగకుండా ఎస్సై సతీష్ చర్యలు చేపట్టారు . ప్రభుత్వ కోహిర్ జూనియర్ కళాశాలలో స్వతంత్ర అభ్యర్థి ఎస్ రమేష్ తన ఓటు హక్కును వినియోగించున్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు ఎన్నికలు ప్రారంభం కాగానే గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఓటు వేసేందుకు కేంద్రాల వద్దకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్దులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు ఉత్సాహంగా కేంద్రాలకు వచ్చారు. గ్రాడ్యుయేట్లు తమ ఉద్యోగ సంస్థల నుంచి అనుమతి తీసుకొని ఓటు వేసేందుకు వచ్చారు. ఉపాధ్యాయులు సైతం తమ పాఠశాల నుంచి అనుమతి తీసుకొని నేరుగా కేంద్రాల వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకొని వెళ్లారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు ఎవరికి ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా చాలామంది తమ ఓటు లిస్టులో లేకపోవడంతో వెనుతిరిగారు. ప్రాధాన్యత ఓటు ఎలా వేయాలో కొంతమందికి తెలియకపోవడంతో కాస్త అయోమయానికి లోనయ్యారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు:

మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ గ్రాడ్యుయేట్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆయన సతీమణి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దోకూరి రామ్మోహన్ రెడ్డి మరియు పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

పట్టభద్రులు ఉపాధ్యాయ ఎన్నికలు ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో గురువారం ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల్లో ప్రశాంతంగా నిర్వహించారు. మాసాయిపేట మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్ల 17 టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు ఉండగా 16 పోలైనట్లు అందులో 10 పురుషులు, 6 స్త్రీలు, తమ ఓట్లను వినియోగించుకున్నట్లు తహశీల్దార్ మాలతి తెలిపారు. వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్ల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా వెల్దుర్తి మండల వ్యాప్తంగా 341 ఎమ్మెల్సీ ఓటర్స్ ఉండగా పోలైన ఓట్లు 216 పురుషులు, 69 స్త్రీలు ఎమ్మెల్సీ ఓట్లను వినియోగించుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లలో 20గాను 14 పురుషులు, 5 మంది స్త్రీలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లను వినియోగించుకున్నారు. మొత్తం 95% ఎమ్మెల్సీ ఓట్లు పోలైనట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మధ్య హెూరా హెూరీ పోటీ ఉన్నట్లు పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు తెలిపారు. పోలింగ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక సైడు బిజెపి పార్టీ నాయకులు మరో సైడు టెంట్లు వేసుకొని ఎమ్మెల్సీ ఓటర్లను బుజ్జగింపులు చేస్తూ ఓట్లు వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో రెండు పార్టీల మధ్యనే హెూరాహెూరీ పోటీ ఉన్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కనుమరుగవడంతో ఆ ఓటు బ్యాంకు ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

ఘనంగా వనదుర్గ మాత జాతర ఉత్సవాలు.

అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం వన దుర్గ మాత జాతర ఉత్సవాల్లో భాగంగా బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా డప్పు చప్పట్లు కోలాటాల మధ్య నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బండ్ల ఊరేగింపు ముందు యువకులు ఆటపాటలతో చిందులు వేసి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ శివకుమార్, గ్రామస్తులు గుండె బాలరాజ్, రాములు యాదవ్, గుండె శ్రావణ్, విజయ్, నరేష్, సందీప్, రాజు, బాలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌ను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ సరళినీ ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి బుద్ధి ప్రకాష్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఓటర్లు ఓటు వేస్తున్న పద్ధతిని పరిశీలించి ఓటర్లు అధిక సంఖ్యలో లైన్లో ఉండడంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత గ్రాడ్యుయేట్ ఓటర్ పైన ఉన్నదని ఓటు వేయడానికి ఓటర్లు అధిక సంఖ్యలో వరుసలో నిలబడి ఉన్నారు. కాబట్టి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సీరియల్ నెంబర్ స్లిప్పులను అందించి ఎంత ఆలస్యమైనా అందరూ ఓటు వేసే వరకు పోలింగ్ నిర్వహించాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వద్ద జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీవో సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు.. నిర్భయంగా తినండి

- ఇమ్యూనిటీ పెరిగేది చికెన్‌తోనే
- జయరాం రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

చికెన్ తినడం వల్ల మనిషిలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని, వదంతులు నమ్మి ఆందోళన చెందకుండా నిర్భయంగా చికెన్ తినవచ్చు అని వెంకటేశ్వర హేచరీస్ కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ జయరాం రెడ్డి హామీ ఇచ్చారు. కరోనా వైరస్‌ను ఎదుర్కోవడంలో కోడిగుడ్లు, చికెన్ ప్రధాన పాత్ర పోషించాయని గుర్తు చేశారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో చికెన్ వ్యాపారస్తులు "చికెన్ అండ్ ఎగ్" మేళాను నిర్వహించారు. 200 కిలోల వండిన చికెన్, 2 వేల ఉడకబెట్టిన కోడిగుడ్లను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని వెంకటేశ్వర హేచరీస్ మార్కెటింగ్ మేనేజర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు,పట్టణ చికెన్ వ్యాపారస్తులు ,పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధిని కోరుకునే నాయకులు గెలవాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు ఎవరినైనా అభివృద్ధిని కోరుకునే వారిని గెలిపించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఓటు హక్కును ఆయన వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ఏదైనా అభివృద్ధిని కోరుకునే వ్యక్తులు చట్టసభలకు వస్తే బాగుంటుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పట్టభద్రు లు అలాంటి నాయకులు ఎన్నుకుంటారని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఓటు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతుందన్నారు.

అనారోగ్యంతో ఉన్న అజిమోద్దీన్‌ని పరామర్శించిన బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

భూంపల్లి గ్రామానికి చెందిన అజిమోద్దీన్ (ప్రైవేట్ టీచర్) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య టీచర్‌ను పరామర్శించారు. అనంతరం అజ్మద్దీన్ వైద్య ఖర్చుల కోసం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు దోమకొండ నర్సింలు గౌడ్, రాచకొండ రంజిత్, పాపని నగేష్, వడ్ల బాలచారి బొమ్మ మహేష్, తెల్లకుల అనిల్, రజాక్ ఉన్నారు.

ఖాకి ఒడిలో అమ్మ లాలన



నవతెలంగాణ-మర్కుక్: అమ్మ-నాన్నలు ఎమ్మెల్సీ ఓటు వేసేందుకు వెళ్లగా చిన్నారి ఖాకి ఒడిలో కునుకు తీసింది. గురువారం మర్కుక్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహిం చారు. ఓ తల్లి తన చంటి బిడ్డ తో పోలింగ్ కేంద్రానికి రాగా పోలింగ్ కేంద్రానికి రాగా బిడ్డతో రానియకపోతే ఓ మహిళ కానిస్టేబుల్ జ్యోతికు ఇచ్చి ఓటు వేసేందుకు వెళ్లింది. తల్లి వచ్చే వరకు కానిస్టేబుల్ ఒడిలో చిన్నారి లాలన చూసుకుంది.

ఓటు వేసిన దేశబోయిని నర్సింహులు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ కేంద్రంలో సెయింట్ జోసఫ్ హై స్కూల్‌లో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కును గురు వారం యువజన ప్రతినిధులతో కలిసి వినియోగిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, నరేష్, రాజుపాల్గొన్నారు.

లచ్చపేటలో అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో ఎర్రన్నేశ్వరాలయం వద్ద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధ వారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని, ఇందుకు సహకరించిన కనకదుర్గ ఎలక్ట్రికల్స్ కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ బ్రదర్స్ మైపాల్ ముదిరాజ్,డిష్ నరేష్,సిరిగాధ రవి,పలువురు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- కొండపాక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-కొండపాక

పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కొండపాక, కుకునూరు పల్లి మండలంలో ప్రశాంతంగా జరిగాయి. కొండపాక మండలంలో పట్ట భద్రుల ఎన్నికల్లో 1134 ఓటర్లు ఉండగా సాయంత్రం నాలుగు గంటల వరకు 675 మంది ఓటు హక్కు వినియోగించుకోగా పోలింగ్ కేంద్రంలో సుమారు 100 మందికి పైగా వేచియున్నారు. 74 శాతం తమ ఓటును ఉపయోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ ఓటర్లు 74 ఉండగా 72మంది తమ ఓటు ఉపయోగించుకున్నారు. కుకునూరు పల్లి మండలంలో పట్టభద్రులు 442 ఓటర్లు ఉండగా 369 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు 15 మందికి గాను 15 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉ దయం నుంచే పట్టభద్రుల తమ ఓటు వేయడం కోసం ఓటర్లు ఉదయం నుంచి బారులు తీరారు. కొండపాకలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆమె తెలిపారు. కుకునూరు పల్లి పోలింగ్ కేంద్రాన్ని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో మెడికల్, తాగునీటి వసతి అన్ని కల్పించినట్టు పేర్కొన్నారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తాసిల్దార్ దిలీప్ నాయక్ , తొగుట సిఐ లతీఫ్, ఎస్ ఐ శ్రీనివాస్, ఆర్ ఐ బాలకృష్ణమూర్తి ఇంద్రం వద్ద ఉన్నారు.

బీరంగూడ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న "కాట దంపతులు



నవతెలంగాణ-అమీన్ పూర్ : అమీన్‌పూర్ మునిసి పాలిటీ పరిధిలోని బీరంగూడ లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మహాశివరాత్రి నిబద్ధత, అచంచల విశ్వాసం, త్యాగానికి ప్రతీకగా భక్తులందరూ ఉపవాస దీక్షలు, జాగారాలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో శివార్చన చేయడం గొప్ప ఆనంద దాయకమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలను, సుఖసం తోషాలను కలిగించాలని స్వామివా రిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, అమీన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షు లు శశిధర్ రెడ్డి, నాయకులు రవీందర్, పలువురు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయ దంపతులు, సంఘ సేవకులు అందె విజయ్ కుమార్, క్రిసో లైట్
నవతెలంగాణ-చెర్యాల

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు












నవతెలంగాణ-మద్దూరు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మద్దూరు, దూల్మిట్ట మండలంలో గురువారం ప్రశాంతంగా జరిగినట్లు తహసీల్దార్లు మధుసూదన్, ఏజి రహీం, లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్దూరు మండలంలో 28 ఓటర్లకు 27 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. దూల్మిట్ట మండలంలో 8 మంది ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఉండగా 7 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. అనంతరం పోలింగ్ బాక్సులను సీల్ వేసి నల్లగొండకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎస్సై షేక్ మహబూబ్, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్, నాగిరెడ్డి, కానిస్టేబుల్,,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎన్నిక ల సరళిని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ)అబ్దుల్ హమీద్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 124 మంది ఉపాధ్యాయులకు ఓటుహక్కు ఉండగా ఇద్దరు ఓటర్లు మరణించారు. మిగతా 122 మంది ఓటర్లకు గాను 117 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు విని యోగించుకున్న వారిలో పురుషులు 81, మహిళలు 36 మంది ఉన్నారు. మొత్తం 94 శాతం ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ -రాయపోల్

మెదక్, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌లో ప్రశాంతంగా ముగిసింది. రాయపోల్ మండలంలో పట్టబద్రులు 506 మంది ఓటర్లు ఉండగా 414 పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 19 ఓట్లు ఉండగా 17 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ లతీఫ్, ఎస్సై రఘుపతి,పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-దుబ్బాక

ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయని తహసీల్దార్ ఈ.సంజీవ్ కుమార్ తెలిపారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు గ్రాడ్యుయేట్, ఒక టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 1008- పురుషులు, 411- స్త్రీలు కలిపి మొత్తంగా 2174 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా 1419 పోలయ్యాయని , అలాగే 136 - పురుషులు, 50-స్త్రీలు మొత్తం కలిపి 196 మంది టీచర్ ఓటర్లు ఉండగా 186 పోలయ్యాయని తహసీల్దార్ సంజీవ్ కుమార్ వివరించారు. కాగా సిద్దిపేట ఏసీపీ మధు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఏసీపీ వెంట సీఐ పీ.శ్రీనివాస్, ఎస్ఐ వీ.గంగరాజు పలువురున్నారు.

నవతెలంగాణ-తొగుట

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తొగుట ఎమ్మార్వో శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 73.3 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 95 శాతం పోలైనాయని తెలిపారు. మండలంలో 620 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా 455 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నరన్నారు. 21 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా అందులో అందులో 12 మంది పురుష ఉపాధ్యాయులు, 8 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వ హించారు. సాధారణంగా గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల, ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికలకు ఎంతో హడావిడి కని పిస్తుంది. ఆ ఎన్నికలకు ఏమాత్రం తీసిపోని విధం గా గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కొనసాగాయి. మండలంలో జర్నలిస్టుల సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా పట్టభద్రులు 1369 మంది ఓటర్లు ఉండగా 962 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 70.27 శాతం పోలింగ్ నమోదు అయింది. టీచర్స్ 52 మంది ఓటర్స్ ఉండగా 51 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 98 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పలువురు సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అలాగే ఉదయం నుండి సాయంత్రం వరకు 73.91 శాతం పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేఖ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో మొత్తం 1522 ఉండగా పురుషులు 736, మహిళలు మహిళలు 389 తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం మిరుదొడ్డి, అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసాయి. మిరుదొడ్డి మండలంలో 635 పట్టభద్రులకు గాను 459 మంది ఓటర్లు, 20 ఉపాధ్యాయ ఓటర్లుకు గాను 20 మంది ఓటు హక్కును వినియో గించుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్బర్ పేట-భూంపల్లి పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు 672 మంది ఓటర్లకు గాను 492 మంది ఓటు హక్కును వినియో గించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు లు బందోబస్తు నిర్వహించారు. మిరుదొడ్డి మండ లం లింగుపల్లి గ్రామానికి చెందిన డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, నరేష్ ఎండ ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, మిరుదొడ్డిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

మెదక్, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌లో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మెదక్-కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ హుస్నాబాద్ పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. గురువారం ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. హుస్నాబాద్‌లో 3 సెంటర్‌లు, కోహెడ 2, అక్కన్నపేట 2 బెజ్జంకి 2 సెంటర్లలో పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండలాలలో పట్టభద్రుల ఓట్లు7079 ఉండగా 5264 పోలయ్యాయి. దీంతో 74.36 శాతం పట్టభద్రులది నమోదు కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల 341 ఉండగా 321 ఓట్ల నమోదుతో 94.35 శాతం నమోదయింది. హుస్నాబాద్ లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు సెంటర్ల లో ఎన్నికల గదిలో ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఒకటవ నెంబరు లో 889 ఓట్లకు 671 ఓట్లు పోలు కాగా 75.478 శాతం, రెండవ నెంబర్ 881 ఓట్లకు 667 ఓట్లతో 75.709 శాతం కాగా మూడవ నెంబరు లో 842 ఓట్లకు 627 ఓట్లు నమోదు తో 74.466 శాతం నమోదయింది. ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల ఓటింగ్ శాతం 195 ఓట్లకు 184 ఓట్లతో 94.35శాతం నమోదయింది

కొమురవెల్లి మల్లన్నకు వైభవంగా పెద్దపట్నం

- యాదవ సాంప్రదాయ ప్రకారం మల్లన్నకు లగ్గం
- పసుపు మయమైన తోట బావి ప్రాంగణం



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామికి అత్యంత వైభవంగా పెద్ద పట్నం వేశారు. మహాశివరాత్రి సందర్భంగా గురువారం తెల్లవారుజామున తోట బావి ప్రాంగణం వద్ద యాదవుల సాంప్రదాయ ప్రకారం మల్లన్నకు ఘనంగా లగ్గం నిర్వహించారు. ఇదే సమయానికి గర్భగుడిలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిపి మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి పల్లకిలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించి తోట బావి ప్రాంగణంలో ఒగ్గు పూజారులు పెద్ద పట్నం కార్యక్రమాన్ని ఒగ్గు పూజారుల సంఘం సభ్యులు 150 మంది 41 వరుసలతో పట్నాన్ని అత్యంత ఒగ్గు కళా నైపుణ్యంతో తీర్చిదిద్దారు. నిమ్మకాయతో చిత్ర కన్ను నెలకొల్పి పట్నం వేసేందుకు పసుపు, కుంకుమ, తెల్ల పిండి, పచ్చ ,సునేరు ఉపయోగించారు. ఆనవాయితీ ప్రకారం స్వామికి కోనేరులో తెప్ప స్నానం, సుంకు పట్టి, మైలపోలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి ధరించే డమరుకం త్రిశూలాలను నెలకొల్పి మల్లన్న బోనాలను, స్వామి పట్నంపై పెట్టి స్వామికి నైవేద్యం సమర్పించారు. యాదవ సాంప్రదాయం ప్రకారం కళ్యాణం జరిపి పట్నం చుట్టూ ప్రదక్షణలు చేసి పట్నం తొక్కడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని లక్ష్మారెడ్డి, ఈవో రామాంజనేయులు , కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. హుస్నాబాద్ ఏసీపీ, వాసాల సతీష్ పర్యవేక్షణలో చేర్యాల సిఐ ఎల్ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-రాయపోల్

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయపోల్ మండల కేంద్రంలో ఉమా పార్తేశ్వరాలయంలో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాయాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రామారం గ్రామంలో మహాదేవుని దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు రుద్ర హోమం, తదుపరి శివ కళ్యాణం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం నిర్వహించారు. గురువారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వేదపండితులు మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద జాతర జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో రాయపోల్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు


- కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం
- మర్పడగలో పెద్దపట్నం అగ్నిగుండాలు
- కొండపాకలో సహస్రఘటాభిషేకం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలోని మర్పడగ క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం మహా పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి. క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మ ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం పెద్దపట్నం, అగ్నిగుండాలు, మహా పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం నందీశ్వరునికి అనంత కటాభిషేకం నిర్వహించారు. కొండపాక రుద్రేశ్వర ఆలయంలో దర్శనం వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. గురువారం నందీశ్వరునికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మెన్ అనంతల శమ్మోహన్, కనక రాములు , రేణు కింది బాలయ్య తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కును వినియోగించుకున్న బండ్ల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్ : మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ తెలంగాణ శాసనమండలి ఎన్నిక కొరకు గురువారం ఆయా ఉమ్మడి జిల్లాలలో అధికారులు ఎన్నికను నిర్వహిస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ గర్ల్స్ హైస్కూల్ పోలింగ్ బూత్ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి




నవతెలంగాణ-తొగుట

చదువులతో పాటు ఆటలపై యువకులు దృష్టి సారించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్లారెడ్డిపేట ప్రీమియర్ లీగ్ బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని భవిష్యత్ గెలుపు కోసం మలుచు కోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యముతో పాటు మానసిక వికాసం కలుగు తుందన్నారు. టోర్నమెంట్ కోసం సహకారం అందిస్తున్న మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామిని అభినందించారు. తన వంతుగా క్రీడా పోటీలకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చా రు. ఫైనల్ విజేతగా నిలిచిన దామినేటర్స్ టీంకు, రన్నర్‌గా నిలిచిన రాయల్స్ టీంకు ట్రోఫీలతో మెడల్స్, నగదు పురస్కారం అందించారు. యువత దేశానికి వెన్నుముక అని, వారికి అండగా నిలుస్తానని మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి హామీ ఇచ్చారు. రెండు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీలలో గ్రామానికి చెందిన 120 మంది యువకులు పాల్గొనగా, వారికి జెర్సీలను అందజేశారు.

నవతెలంగాణ-తొగుట

రాజ రాజేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకట య్య అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని కాన్గల్ గ్రామంలో దుబ్బ రాజేశ్వర స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. మహా శివరాత్రి సందర్భంగా ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు అన్నారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాం త్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దోమల కొమురయ్య, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారీ విజయం ఖాయం

- చిన్నకోడూరులో జోరుగా ప్రచారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయం ఖాయమని, ఎన్నికల ఆయన పక్షాన జోరుగా ప్రచారం చేసినట్లు కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి మహమ్మద్ షాబోద్దీన్ ల ఆధ్వర్యంలో చిన్నకోడూరు ఉన్నత పాఠశాల 468, 469 పోలింగ్ బూతుల వద్ద కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. పట్టభద్రలు అందరూ కాంగ్రెస్ వైపే వున్నారని, నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, నాయకులు రాజేష్, ప్రశాంత్, భూపతి రెడ్డి, యూసఫ్, జయంత్, ప్రశాంత్, గణేష్, పాల్గొన్నారు.

శరభేశ్వర ఆలయంలో పండ్ల పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట

మహాశివరాత్రి సం దర్భంగా స్థానిక శరబ ేశ్వర ఆలయంలో బుధవా రం రాత్రి పుల్లూరు శివకుమార్, పబ్బ ఆంజ నేయుల సహకారంతో వచ్చిన భక్తులకు పండ్ల పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ జోన్ చైర్మెన్ చకిలం రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాసవి క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, గత పది ఏండ్ల నుంచి శివరాత్రికి ఆలయంలో పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీపీ గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, రీజియన్ చైర్మెన్ పుల్లూరి శశాంక్, జ్యోతి, చైర్మెన్‌లు రవి, హరి,పాల్గొన్నారు.



ఓటేస్తేనే ప్రశ్నించే హక్కు: రిటైర్డ్ హెచ్‌ఎం రాజయ్య

-82 ఏళ్ల వయసులోనూ ఓటు హక్కు వినియోగం

నవతెలంగాణ-దుబ్బాక

ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, అలా చేయనప్పుడు ప్రశ్నించే హక్కును కోల్పోతారని రిటైర్డ్ హెచ్‌ఎం యాడవరం రాజయ్య గౌడ్ హెచ్చరించారు. గురువారం మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో మండల పరిధిలోని పెద్దగుండవెల్లికి చెందిన యాడవరపు రాజయ్య 82 ఏళ్ల వయసులోనూ వీల్ చైర్ పై వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఈయన అక్బర్ పేట భూంపల్లి మండలం లోని మోతె యూపీఎస్ పాఠశాలలో హెచ్‌ఎం గా పనిచేస్తూ 20 ఏళ్ల క్రితం రిటైర్మెంట్ తీసుకున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఎన్నికల్లో తప్పనిసరిగావినియోగించుకోవడం జరుగుతుందని.. నేటి యువత ఓటు హక్కును వినియోగించుకోకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.



గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



మహిళలు ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ కార్మికులకు సహకరించి, స్వచ్ఛ గ్రామాల కోసం ముందుకు సాగాలని నర్సన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ కానుగంటి మాధవి-రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలు పరి శుభ్రంగా సీజన్ వ్యాధులు రావన్నారు. మహిళలు చెత్తపై సమరం చేయాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవి రాజి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్ర యాదవ్, వూడేం శ్రీనివాస్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, భూకల పర్వతాలు యాదవ్, ఉప సర్పంచ్ కృష్ణవేణి , శ్రీశైలం, భూపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, అశాలు,మహిళలు,తదితరులున్నారు.

పోలింగ్ సరళి కాంగ్రెస్ వైపే..

నవతెలంగాణ-గజ్వేల్



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళి కాంగ్రెస్ వైపే ఉన్నదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గురు వారం ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా గజ్వేల్ పట్టణంలో సెయింట్ జోసెఫ్ ఫ్ స్కూల్ వద్ద పట్ట బద్రులను కలిసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో 8500 ఓట్లు ఉన్నాయని ఇందులో 65 శాతం ఓట్లు కాంగ్రెస్ వైపు ఉన్నట్లు ఏం చెప్పారు. నరేందర్ రెడ్డి విజయం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో గడ్డం సృజన రాజేష్ కుమారుడు రుద్రాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక అభయ జ్యోతి మానసిక వికలాంగుల విద్యాలయంలో అన్న ప్రసాద వితరణ చేసినట్లు ఐపీసీ గంప కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ అర్వపల్లి హరి కిరణ్, పి ఎస్ టి లు మొరం శెట్టి కుమార్, చిగుళ్లపల్లి మంజుల, చిగుళ్లపల్లి సత్యనారాయణ, ధనలక్ష్మి, బెజగం రమేష్, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

మండలం కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం. 471లో యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవి కాగా, సమర్థమైన నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని తెలిపారు. పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ప్రకాశ్ రెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి,ప్రధాన కార్యదర్శి సంపత్ యాదవ్,సాయి రెడ్డి, సంతోష్, వేణు,నరేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా మల్లన్న కల్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట, చేబర్తి గ్రామ శివారులో గల మల్లన్న దేవాలయంలో మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా కనుల పండుగగా గురువారం జరిగింది. ఈ మహోత్సవానికి మాజీ జెడ్పీటీసీ దంపతులు యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్‌లు హాజరై పూజలు నిర్వహించి, మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అగ్ని గుండాలను తొక్కారు. ఈ కార్యక్రమానికి ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండుగౌడ్‌లు హాజరై మల్లన్న ఆలయాన్ని దర్శించుకున్నారు. నిర్వహకులు అతిథులను శాలువాతో సన్మానించారు. అనంతరం భూకల శ్రీనివాస్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీర్గటి బాలయ్య, ఎంబరి వెంకటేష్, లింగం, శేకటి అయిలయ్య, బి.బిక్షపతి, జుర్రు శ్రీకాంత్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు నర్సింలు, కనకరాజు, యావవ సంఘం సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ఓటును వేసిన పట్టభద్రులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్దులతో పాటు టీచర్స్ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దుబ్బాక నియోజకవర్గం లోని మీరు దొడ్డి దుబ్బాక అక్బర్ పేట భూంపల్లి తో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా యువకులు ఓటు హక్కును సబ్మిట్ చేసుకున్నారు. ఓటు హక్కును కలిగిన ప్రతి మేధావి తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి వారి ఓటును సద్విని చేసుకున్నారు.

-కిచ్చని నరేష్ లింగుపల్లి

-దుబ్బాక నియోజకవర్గం సిద్దిపేట జిల్లా

ఎమ్మెల్సీ ఓటును సద్వినియోగం చేసుకున్న ఎంపీ

నవతెలంగాణ-మిరుదొడ్డి




అక్బర్ పేట-భూంపల్లి మండలంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ ఓటు హక్కును తన సతీమణితో కలిసి వినియోగించుకున్నారు. శివరాత్రి కావడంతో జాగారాలు చేయడం ద్వారా ఉదయం మందకోడిగా ఎమ్మెల్సీ పోలింగ్ కొనసాగిందని, ఇప్పుడిప్పుడే పుంజుకో వడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి మేధావి తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు.

మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.19 లక్షలు

-ఈ యేడు శివరాత్రికి పెరిగిన ఆదాయం

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ బుకింగ్ ఆదాయం రూ.19,00,852 సమకూరినట్లు ఆలయ వర్గాలు గురువారం వెల్లడించాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బోనాలు, పట్నాలు, ప్రసాదాల విక్రయం, వీఐపీ, వీవీఐపీ దర్శనాలు, కళ్యాణం, అర్చన, అభిషేకం, తదితర సేవల ద్వారా ఈ ఆదాయం సమకూరింది. గత ఏడాది శివరాత్రి కన్నా ఈ యేడు రూ.2,46,809 అధిక ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.మను చౌదరి తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చిన్నకోడూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో వేరువేరుగా ఏర్పాటు చేసిన మెదక్- కరీంనగర్- నిజామాబాద్-ఆదిలా బాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలి కేంద్రాల్లో ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఎన్నికలలో ఓటు వేయడానికి ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పోలింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ పోలింగ్, జిల్లాలోని కొమరవెల్లి, చేర్యాల, దూల్మిట్ట, మద్దూరు మండలాల్లో వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఫర్నిచర్, లైటింగ్, ర్యాంపుల ఏర్పడుతోపాటు ఓటర్ల సౌకర్యం త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసర మైన ఔషధాలను, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో మెదక్-కరీంనగర్ -నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 40 ఏర్పాటు చేశామని 32589 ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని 3212 ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పరిధిలోగల జిల్లాలోని కొమరవెల్లి, చేర్యాల, దూల్మిట్ట, మద్దూరు మండలాల్లో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని 166 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. కావున పట్టభద్రుల ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రమాదవశాత్తు పెంకుటిల్లు దగ్ధం

నవతెలంగాణ-రాయపోల్



విద్యుత్ ప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన రాయపోల్ మండలం పెద్ద ఆరేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు.. గ్రామానికి చెందిన కోంపల్లి శంకరయ్య బార్య లలితతో పాటు శివరాత్రి పండుగ దినోత్సవం సందర్భంగా రాత్రి ఇంట్లో దేవుళ్లకు పూజలు చేసి దీపం వెలిగించి ఇంటి బయట ఉన్నారు. కాగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వారు బయటకు పరుగులు తీశారు. కండ్ల ముందే తన సొంత ఇల్లు ఖాళీ బూడిది కావడం పట్ల పండుగ పూట విషాదం నింపింది. ప్రమాదంలో బట్టలు, వంట సామాగ్రి, నగదు, వ్యవసాయ పనిముట్లు, బంగారం, ఇంటి సామాగ్రి తదితర వస్తువులన్నీ ఖాళీ బూడిది కావడంతో భార్యాభర్తలు కంటనీరు పెట్టుకొని తీవ్రవిషాదంలో మునిగిపోయారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మాజీ సర్పంచులు కరుణాకర్, మల్లా గౌడ్ పేర్కొన్నారు.



రాజేశ్వర స్వామిని దర్శించుకున్న చెరుకు

నవతెలంగాణ-తొగుట

మండలంలోని కాన్గల్ గ్రామంలో దుబ్బ రాజేశ్వర స్వామిని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం దర్శించుకుని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేశ్వర స్వామి ఆశీస్సులు మండల ప్రజలకు, ప్రత్యేకంగా కాన్గల్ గ్రామ ప్రజలకు అందించాలని కోరారు. గ్రామస్థులు అంతా ఒక్కటిగా ఉండి సమిష్టి కృషితో ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందిం చదగ్గ విషయమని అన్నారు. ఇదే స్ఫూర్తి తో మున్ముందు ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా తీర్చి దిద్దాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అక్కం స్వామి, నాయకులు చెరుకు విజయ్ రెడ్డి, కొండల్ రెడ్డి, ముదికే స్వామి, బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి కుమార్, కాన్గల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బషీరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- భారీగా తరలివచ్చిన ఓటర్లు
- కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్లు, పోటీలో నిలిచిన అభ్యర్థులు

నవతెలంగాణ-సిద్దిపేట

కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక జిల్లాలో గురువారం ప్రశాంతంగా ముగిసాయి. కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల కోసం జిల్లాలో 32589 మంది, ఉపాధ్యాయ ఎన్నికల కోసం 3212 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. వరంగల్ ఉపాధ్యాయ ఎన్నికల కోసం జిల్లాలో 166 మంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయానికి మెదక్-కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల ఓటింగ్ 15 శాతం, ఉపాధ్యాయ ఓటింగ్ 16.5 శాతం, నల్గొండ- వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఓటింగ్ 39.2 శాతం పోలింగ్ నమోదయింది. ఓటింగుకు సాయంత్రం నాలుగు గంటల వరకు చివర సమయం కాగా, ఎండన సైతం లెక్కచేయకుండా పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు భారీగా క్యూలైన్‌లలో నిలబడడంతో వారందరూ ఓటేసేంత వరకు ఎన్నికలను జరిపించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

72.83 శాతం పోలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు

94.83 శాతం పోలైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు

..పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 32589 ఓటర్లు ఉండగా, 23,736 ఓట్లు పోలైనాయి. 72.83 శాతం ఓటర్లు ఓటు వేశారు. అందులో పురుషులు 16143, మహిళలు 7593 మంది ఉన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు జిల్లాలో 3212 ఉండగా, 3046 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 94.83 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 1925 కాగా మహిళలు 1121 మంది ఉన్నారు. అదేవిధంగా వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లాలో 166 మంది ఓటు హక్కును కలిగి ఉండగా, 156 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 93.97 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. ఇందులో పురుషులు 117 మంది కాగా, 39 మంది మహిళలు ఉన్నారు.





మల్లన్న పెద్దపట్నం పవిత్రతను దెబ్బతీసిన ఆలయ ధర్మకర్త

- పాదరక్షలతో పెద్ద పట్నంపై కలియతిరిగిన ధర్మకర్త
- కర్ర పట్టుకుని భక్తులను బెదిరిస్తూ హల్చల్
- యాదవుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తన
- ధర్మకర్త పై చర్యలు చేపట్టాలని భక్తుల డిమాండ్

నవతెలంగాణ-కొమురవెల్లి



యాదవ ఒగ్గు పూజారుల, మల్లన్న భక్తుల మనోభావాలు దెబ్బతినేలా కొమురవెల్లి మల్లన్న ఆలయ ధర్మకర్త కే. జయప్రకాశ్ రెడ్డి పాదరక్షలు ధరించి పెద్ద పట్నంపై కలియతిరిగి అపవిత్రం చేశాడు. గురువారం మల్లన్న ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఒగ్గు పూజా రులు తోట బావి ప్రాంగణంలో పెద్దప ట్నం ఏర్పాటు చేసి యాదవ సాంప్రదాయం ప్రకారం (పసుపు) బండారుతో మల్లన్నకు కళ్యాణం జరిపించారు. యాదవ పూజారులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు హాజరై పంచవర్ణాల (పసుపు) బండారును అత్యంత పవిత్రంగా భావించి భక్తులు తమ ఇళ్లకు తీసుకెళ్లి పొలాలలో చల్లుకుంటారు. ఈ కార్యక్రమానికి బందోబస్తు నిర్వహించే పోలీసులే పాదరక్షలు లేకుండా తమ డ్యూటీని భక్తితో నిర్వహిస్తూ భక్తులను నెమ్మదిగా పట్నం పై నుండి దాటే వరకు సహకరిస్తుం టారు. అలాంటి పవిత్రమైన ప్రదేశంలో పెద్ద పట్నం వేసిన ప్రాంగణమంతా పాదరక్షలతో తిరుగుతూ కర్ర పట్టుకొని భక్తుల ను బెదిరిస్తూ హల్చల్ చేశాడు. ఒగ్గు పూజారుల, మల్లన్న భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన ధర్మకర్త కొప్పురపు జయప్రకాశ్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఓటేత్తిన..ఉపాధ్యాయులు..

- సుమారు 95.10 శాతం ఓటు హక్కు వినియోగం
- సుమారు 75.06 శాతం వినియోగించుకున్న పట్టభద్రులు



నవతెలంగాణ-బెజ్జంకి

శాసన మండలికి నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఓటేత్తారు. మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల కేంద్రంలో గురువారం ఉదయం నుండే పట్టభద్రులు, ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో సుమారు 46 మందికి 44 మంది ఉపాధ్యాయులు (95.10 శాతం), సుమారు 1434 మంది పట్టభద్రులకు సుమారు 1077(75.06 శాతం) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

పట్టభద్రులను కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి..



మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన శాసనమండలి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న పట్టబద్రుల ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ కలిసి మాట్లాడారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, నాయకులు ఒగ్గు దామోదర్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, శానగొండ శ్రావణ్, బైర సంతోష్, ఏఎంసీ డైరెక్టర్లు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

బీఎస్పీ కేంద్ర కో-ఆర్డినేటర్ దంపతులు..



శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల్లో బీఎస్పీ కేంద్ర కో-ఆర్డినేటర్ నిషాని రామ చంద్రం దంపతులు మండల కేంద్రంలోని ఎన్నికల కేంద్రంలో తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.

శాసనమండలి సభ్యులు భిన్నంగా పని చేయాలి

- తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు
- తీరు మార్చుకుని వ్యవహరించాలని అభిప్రాయం

నవతెలంగాణ-బెజ్జంకి

శాసనసభ సభ్యులకంటే శాసనమండలి అత్యంత ప్రాధాన్యమైంది. గతంలో ఎన్నికైన శాసనమండలి సభ్యులు తమను ఎన్నుకోవడం వరకే పట్టభద్రులకు ప్రాధాన్యతనిచ్చి సమస్యల పరిష్కారంలో విఫలమైయ్యారని, పట్టభద్రులకు ప్రభుత్వంచేత ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ స్వార్థ ప్రయోజనాల కోసం కీలకంగా వ్యవహరించారని వాపోయారు. నేడు నిర్వహించిన శాసనమండలి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యమైనవని, ఎన్నికైన శాసనమడలి సభ్యులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఉందని మొదటిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులు కోరారు.

నిరుద్యోగ నియంత్రణకు కృషి చేయాలి



ఎన్నికలు వస్తూనే ఉన్నాయి. ప్రజలు ఓట్లు వేస్తూనే ఉన్నారు. తీర ఎన్నికైన వారు ఓట్లేసిన వారి కృతజ్ఞతను విస్మరిస్తూనే ఉన్నారు.శాసనసభ సభ్యులుగా ఎన్నికైన వారు ప్రజల సమస్యలను విస్మరించి తమ ప్రయోజనాల కోసం పాటు పడుతున్నారు. శాసనసభ సభ్యులకు శాసనమం డలి సభ్యులు వ్యవహరించే తీరులో చాల వ్యత్యాస ముంటుంది. ఎన్నికైన శాసనమండలి సభ్యులు నిరుద్యోగ నియంత్రణకు కృషి చేయాలి.

-తిప్పారపు శ్రీనివాస్,పట్టభద్రుడు,రేగులపల్లి.

పట్టభద్రుల సమస్యలను పరిష్కారించాలి



గతంలో శాసనమండలికి ఎన్నికైన సభ్యులు ఇష్టారీతిన వ్యవహరించారు. నేడు అపరిస్థితి లేదు. ఉన్నత విద్యను అభ్యసించిన పట్టభద్రులు ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నో ఆశలతో ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రుల ఆశలు నిరాశలవు తున్నాయి. పట్టభద్రుల సమస్యల పరిష్కారించేల ఎన్నికైన శాసనమండలి సభ్యులు కృషి చేయాలి.

-బోనగిరి శోభ,పట్టభద్రురాలు, బెజ్జంకి.

శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న బక్కి వెంకటయ్య

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం గుట్టపైన అమావాస్యను పురస్కరించుకొని జాతర నిర్వహించారు. ఈ జాతరలో వివిధ గ్రామాల ప్రజలు మహిళలు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు శివపారుతుల కల్యాణోత్సవంలో ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మెన్ బక్కి వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ వంజరి శ్రీనివాస్, బోరం రాజేశ్వర్, చల్వాడ నరసింహులు, రంజిత్, జన్నారెడ్డి, గుండి నరసింహులు ఎస్ రమేష్, పోశయ్య, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు



జ్ఞానమే నిజమైనటువంటి ఐశ్వర్యము

- తల్లిదండ్రుల సేవ చేయలేని దానధర్మాలు వృధా
- రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి





నవతెలంగాణ-కొండపాక

జ్ఞాన సమర్జనమే అన్నిటికన్న మించిన ఐశ్వర్యమని రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. కొండపాక రుద్రేశ్వరాలయాన్ని గురువారం ఆయన సందర్శించి రుద్రేశ్వరునికి పూజలు చేశారు. అనంతరం భక్తుల నిర్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఏ రూపంలో ఉన్న భగవంతుడు ఒక్కడేనని అందరూ ఆ పరమాత్మను భక్తి భావంతో ఆరాధించాలన్నారు. తల్లి, తండ్రి, అత్త, మామ, గురువు, ఆపదలో ఆదుకున్న వ్యక్తులను గౌరవించాలని వారికి సేవ చేయడమే అన్ని దానాల కన్నా మిన్న అని అన్నారు. వ్యక్తి శాశ్వతం కాదని వ్యవస్థ శాశ్వతమని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత మనందరిపైన ఉన్నదన్నారు. డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, రుద్రేశ్వరాలయ ట్రస్ట్ అధ్యక్షుడు అనంతుల శ్యామ్మోహన్, కార్యదర్శి మరుమాముల వెంకట రమణ, శర్మ రేణికింది బాలయ్య తదితరులు మాట్లాడారు.

పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-మిరుదొడ్డి

పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధిపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని బీజేపీ నాయకులు అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషితో ఎన్ఆర్‌జీఎస్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలియజేయడంతో, సమస్యను ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన రఘునందన్ రావు గ్రామానికి రూ.10 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఓసీ కాలనీలో ఐదు లక్షలు, డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రూ.ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎంపీ రఘునందన్ రావుకు బీజేపీ నాయకులతో పాటు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రవి, బాల్రెడ్డి, గోపాల్, స్వామి, మహిపాల్ రెడ్డి, కృష్ణ, చంద్రారెడ్డి పలువురు పాల్గొన్నారు.

